క్లుప్తంగా

ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానం



దామరగిద్ద: మండలంలోని బాపన్‌పల్లిలో నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలకు ఎమ్మెల్సీ కవితను కలిసి ఆలయ కమిటీ సమక్షంలో మాజీ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చేనెల 2న గ్రామంలో కొత్తగా నిర్మించిన శివాలయ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను రావాలని ఆహ్వానించామన్నారు. యాదగిరి, సంతోష్, జనార్దన్, సుభాష్, దొబ్బలి రాములు, అంజి, రాంరెడ్డి పాల్గొన్నారు.

ప్యాడ్లు, పెన్నుల పంపిణీ



నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు బహుకరించారు. గ్రామానికి చెందిన అనిల్, అంజప్ప జ్ఞాపకార్థం వారి బృందం ఆధ్వర్యంలో వద్ద మంది విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాను ప్రకాష్, మధుసూదన్‌రావు, నర్సింహ, మాణిక్యప్ప, అనిల్, రమేష్, తిమ్మప్ప పాల్గొన్నారు.

నాగిరెడ్డిపల్లిలో..

మద్దూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లిలో విశ్రాంత జీహెచ్‌ఎం వేణుగోపాల్ విద్యార్థులకు పేట్లను పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీలో చిన్నారులకు మధ్యాహ్న భోజనం కోసం పేట్లను అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు గోపాల్, మహేందర్‌రెడ్డి, కృష్ణ, దాసు తదితరులు పాల్గొన్నారు.

ముదుమాల్‌లో..

కృష్ణా: మండలంలోని ముదుమాల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వివిధ ఆటల పోటీల్లో గెలుపొందినవారికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా రూ. 10వేల విలువగల బహుమతులను స్థానిక బీటీఎం ఫౌండేషన్ అధిపతి తిమ్మయ్య అందజేశారు. హెచ్‌ఎం శేఖర్, నాయకులు రాఘవేంద్ర, భీమశంకర్, హనీఫ్, వెంకటేష్, చెన్నయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఆదవిసత్యారంలో..



మాగనూర్: మండలంలోని అడవిసత్యారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శివరాంరెడ్డి ఆధ్వర్యంలో రూ. 70వేలు విలువగల వస్తువుల వితరణ చేసినట్లు తెలిపారు. అలాగే పాఠశాల విద్యార్థులకు ఐడీ కార్డులు, టై, బెల్టులు, దుస్తులను శివరాంరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం తిరుపతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కోస్గి రూరల్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్లు డీసీసీబీ డైరెక్టర్ బీంరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.7500 చెల్లిస్తుందన్నారు. ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయాధికారిని సంప్రదించాలన్నారు.

బీజేపీ అధ్యక్షురాలికి సన్మానం

నారాయణపేట రూరల్ : మండల బీజేపీ అధ్యక్షురాలిగా ఎన్నికైన భైరంకొండ జ్యోతిని మాజీ జెడ్పీటీసీ లప్ప అరుణాదేవి అభినందించారు. ఆమె ఇంటికి వెళ్లి శాలువాతో సన్మానించి మాట్లాడారు..

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

మద్దూరు: సీఎం రేవంత్‌రెడ్డి మండల పర్యటన సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ముందస్తుగా మాజీ గ్రంథాలయ చైర్మన్ శాసం రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పోలీసులు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సీఎం పర్యటన ముగియడంతో వారిని విడుదల చేసినట్లు పోలీసులు తెలిపారు.





మాగనూలో బహుమతులు అందిస్తున్న శిక్షణ కలెక్టర్ గరిమానరుల



నారాయణపేట ప్రభాతభేరీలో చిన్నారుల ర్యాలీ



ధన్వాడ మండలం గోటూర్‌లో ప్రాథమిక పాఠశాలలో



కోస్గిలో బహుమతులు ఇస్తున్న జడ్జి పర్వీన్ బేగం

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



ఎమ్మెల్యే సీవీఆర్ భవనం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి



మక్తల్‌లో కార్యాలయం వద్ద విద్యార్థినులకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వివిధ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండా రెపరెపలాడింది. తెల్లవారుజామున చిన్నారులు ప్రభాత్‌ఫేరీ నిర్వహించగా, వివిధ రకాలైన వేషధారణలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అంతకుముందు యువకులు బైక్ ర్యాలీలు నిర్వహించారు. పంచాయతీ, తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్‌స్టేషన్, వ్యవసాయ, కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జెండాను ఎగురవేశారు.

- పేట మండలంలోని లక్ష్మీపూర్‌లో చిన్నారులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

మున్సిపల్ కార్యాలయంలో..

నారాయణ పేట టౌన్: పట్టణ మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పర్ణికారెడ్డి హాజరై మహనీయుల చిత్ర పటాలకు నివాళులర్పించి, పుర కమిషనర్ సునితతో కలిసి ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వార్డు కౌన్సిలర్లకు జ్ఞాపికలను అందజేశారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలను తెలిపారు.

- మాగనూర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శిక్షణ కలెక్టర్ గరిమానరుల ఆయాశాఖల అధికారులతో కలిసిజాతీయజెండాను ఆవిష్కరించారు.
- కోస్గి పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో అలంకరించి ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక మున్సిఫ్ కోర్టులో జడ్జి పర్వీన్ బేగం జెండాను ఎగురవేశారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహనీయులే స్ఫూర్తి ప్రదాతలు

మక్తల్: స్వేచ్ఛా వాయువులను అందించిన మహనీయులే మనకు స్ఫూర్తి ప్రదాతలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అంతకుముందు గ్రామాల్లో విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాసంలో జెండా ఎగురవేశారు. మార్కెట్ చైర్‌పర్సన్ రాధమ్మ, లక్ష్మారెడ్డి, దేవరి మల్లప్ప, చంద్రకాంత్‌గౌడ్, రాజుల ఆశిరెడ్డి, బీజేపీ నాయకులు కొండయ్య, ఎస్‌బి భాగ్యలక్ష్మిరెడ్డి, రఘుప్రసన్నబట్, రవికుమార్ పాల్గొన్నారు.

దామరగిద్దలో..

దామరగిద్ద: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ జ్యోతి పథక ఆవిష్కరణ చేపట్టారు. అనంతరం జీపీఎస్ పాఠశాల విద్యార్థులకు వన్నాడ బొంబాయ్ వెంకటప్ప స్టడీ మెటీరియల్‌ను అందజేయగా మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ ఆశమ్మ విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



కోస్గి అంగన్‌వాడీ కేంద్రంలో వేషధారణలో చిన్నారులు



కృష్ణాలో ..



దామరగిద్దలో..



మరికల్‌లో వేషధారణలో విద్యార్థులు



కొత్తపల్లిలో..



మక్తల్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం



నర్వలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

ఊట్కూర్/నారాయణపేట: దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను విద్యార్థులు, యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అంభత్రయ క్షేత్రం శక్తి పీఠం వ్యవస్థాపకుడు డాక్టర్ ఆదిత్య పరాశ్రీ పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఊట్కూర్ మండలంలోని పెద్దజట్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రూ.61వేల విలువైన మైక్‌సెట్‌ను సభ్యులు పాఠశాల నిర్వాహకులకు అందజేశారు. వారు మాట్లాడుతూ యువత మహనీయులు చూపిన మార్గంలో పయనిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నర్సింహులు, శివరాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు

కౌన్సిలర్లకు సన్మానం

మక్తల్: మున్సిపల్ కౌన్సిలర్లు సుల్తాన, స్వేతారెడ్డి, రాములు, మొగులప్ప, జ్యోతి రాజేస్‌గౌడ్‌లను ఆదివారం పట్టణంలోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి శాలువాతో సన్మానం చేశారు. ఐదు సంవత్సరాలు పదవికాలం ముగియడంతో వారికి సన్మానం చేశారు. కార్యక్రమలంలో మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, రాజేష్‌గౌడ్, శ్రీనివాస్‌గుప్తా, జుట్ల శంకర్, చిన్నహన్మంతు, ఈశ్వర్ పాల్గొన్నారు.

గ్యారంటీ చట్టం అమలు చేయాలి



మక్తల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నారాయణ పేట టౌన్: రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధరలను నిర్ణయించి, గ్యారంటీ చట్టం అమలు చేయాలని కోరుతూ.. ఆదివారం అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు.. అనంతరం ఏఐయూకేఎస్ సంఘం జిల్లా ఉపాధ్యకుడు చెన్నారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతు కుటుంబాలకు ఉచిత విద్యుత్, రుణమాఫీతోపాటు పలు రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి ప్రశాంత్, నర్సింహ, నారాయణ, కొండ నర్సింహులు, కాశీనాథ్ పాల్గొన్నారు.

మక్తల్: ప్రధాని మోదీ నిరంకుస పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ఎండీ సలీం అన్నారు. ఆదివారం పట్టణంలోని కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు స్వామినాథన్ సిఫారసును అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు భగవంతు, వెంకట్‌రెడ్డి, భూటో, భాస్కర్, కిరణ్, గోపాల్, వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మక్తల్: మున్సిపల్ పరిధిలో 4వ వార్డులో రూ.5లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను చైర్ పర్సన్ పావని, కౌన్సిలర్ చీరాల సత్యనారాయణ ఆదివారం వార్డులో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డు సమస్యల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అఖిలరెడ్డి, సత్యనారాయణ, ప్రసన్నరెడ్డి, సుల్తాన, రాములు, నారాయణ, అర్చన, మొగులప్ప, బాల్‌రాంరెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సహకారం

నారాయణపేట రూరల్: ఎయిడెడ్ వైదిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే డబుల్ డెస్క్ బెంచీల కొరకు ఆపాఠశాల 2008 -09 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థులు నగేష్ గౌడ్, భీమరాజ్, నిఖిల్, పొలప్ప తమ వంతు సాయంగా రూ.14వేల చెక్కును హెచ్‌ఎం గంగాధర్ రెడ్డికి ఆదివారం అందించారు. ఉపాధ్యాయులు గంగాధర్, ఉదయకుమారి, అర్చన పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నారాయణపేట రూరల్: మండలంలోని అంత్వార్ గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు నర్సింహులు మూడు రోజుల క్రితం మృతిచెందారు. ఆదివారం గ్రామ యువత బాధిత కుటుంబానికి పరామర్శించి రూ.33వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. యువకులు చేసిన సాయంపై గ్రామ పెద్దలు అభినందించారు.



చెక్కు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

ఉర్దూ సాహిత్యంలో పీహెచ్‌డీ

నారాయణపేట రూరల్: మండలంలోని కొల్లంపల్లి దర్గా పీఠాధిపతి కుమారుడు సయ్యద్ అహ్మద్ హుస్సేనీ ఉస్మానియా యూనివర్సిటీలో ఉర్దూ సాహిత్యంలో పీహెచ్‌డీ పూర్తి చేశాడు. ఈ మేరకు ఆల్ మక్కా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించారు. సంఘం నాయకులు అల్హాజ్ ఖలీల్, అబ్దుల్ ఖదీర్, రహ్మాన్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



దామరగిద్దలో ప్రొజెక్టర్ ద్వారా సీఎం ప్రసంగాన్ని వింటున్న గ్రామస్తులు



పల్లెగడ్డలో ప్రొసీడింగ్ పత్రాలను అందుకుంటున్న లబ్ధిదారులు

మరికల్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని జెడ్పీ సీఈఓ భాగ్యలక్ష్మి, ఎంపీడీఓ కొండన్న అన్నారు. ఆదివారం మండలంలోని పల్లెగడ్డలో నిర్వహించిన ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులకు అర్హత పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ పావని, ఆర్‌ఐ సుధాకర్‌రెడ్డి, ఏపీఓ ఊషన్న, సూర్యమోహన్‌రెడ్డి, వీరన్న, కృష్ణయ్య, హరీష్, వినితమ్మ పాల్గొన్నారు.

గతప్పలో..

దామరగిద్ద: మండలంలోని గత్పులో ఎంపీడీఓ సాయిలక్ష్మి సమక్షంలో డిప్యూటీ సీఈఓ జ్యోతి ప్రారంభించారు. ప్రొజెక్టర్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవాన్ని గ్రామస్తులకు చూయించారు. అనంతరంలో లబ్ధిదారులకు ఆయా పథకాల మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయిలక్ష్మి, ఏఈఓ మణిచందర్, ఆర్‌ఐ బాల్‌రాజ్ పాల్గొన్నారు.

అలాగే స్థానిక భవాని ఆలయ ఆవరణలో కాంగ్రెస్ నాయకులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు.. కాంగ్రెస్ నాయకులు తులసిరాం, శ్రీనివాస్, వెంకటప్ప, భగవంతు, బస్వరాజ్, చెన్నప్ప పాల్గొన్నారు.

ప్రజారంజకపాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

నారాయణపేట రూరల్ : సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చేస్తూ కాంగ్రెస్ ప్రజారంజక పాలనను అందిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మెన్ రాంపురం సదాశివరెడ్డి అన్నారు. మండలంలోని అప్పక్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. కార్యక్రమంలో ఎంపీడీఓ సుదర్శన్, ఏఓ దినాకర్, డీఈ శ్రీనివాసులు, ఎంపీఓ బాలాజి పాల్గొన్నారు.

అడవిసత్యారంలో..

మాగనూర్: మండలంలోని అడవిసత్యారంలో లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను అధికారులు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఈశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ రహ్మతుద్దీన్, ఆర్‌ఐ శ్రీశైలం పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

మక్తల్: పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గవినోళ్ల రాధమ్మ అన్నారు. మండలంలోని గొల్లపల్లిలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసి మాట్లాడారు.. లక్ష్మారెడ్డి, గణేష్‌కుమార్, శ్రీనివాసులు, కోళ్ల వెంకటేష్, ఎంపీడీఓ రమేష్, డిప్యూటీ తహసీల్దార్ లత తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని అలంపల్లిలో నిర్వహించిన ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవంలో ప్రత్యేక అధికారి అబ్దుల్ ఖలీల్, ఎంపీడీఓ పాల్గొని మాట్లాడారు.. అనంతరం లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. పంచాయతీ కార్యదర్శి భగత్‌సింగ్, ఎంపీఓ విజయలక్ష్మీ పాల్గొన్నారు.

బెక్కర్‌పల్లిలో

నర్వ: మండలంలో బెక్కర్‌పల్లిలో ఎంపీడీఓ శ్రీనివాసులు ఎంపికైన లబ్ధిదారులకు మూడు పథకాల ప్రొసీడింగ్స్‌ను అందజేశారు.